17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 25 జూన్ 2024 | పేజీలు 9

## చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుమిత్ కుమార్

8లో



# స్పందన సమస్యలను సత్వరంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా అర్జీ దారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన నూతన జిల్లా కలెక్టర్ సుమిత కుమార్. ప్రజాసమస్యలకు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం చేపట్టడం జరిగిందని కావున స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్‌లు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.








## తెలుగులో ప్రమాణం పట్ల హర్షం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు లోక్ సభ సభ్యులు తెలుగులో ప్రమాణం చేయడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసీనాధం నాయుడు హర్షం ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో సభ్యులందరూ విద్య హక్కు చట్టం మరియు జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం పాఠశాల స్థాయిలో మాతృభాష మాధ్యమంలోనే అన్ని యాజమాన్య పాఠశాలల్లో బోధన జరిగేలా కృషి చేయాలని కోరారు. తెలుగులో ప్రమాణం చేసిన వారందరికీ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి పక్షాన ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.

## విశాఖ శారదా పీఠం ఆక్రమణలు పరిశీలన

**తిరుమల, మేజర్‌న్యూస్:** శారదా పీఠం వెనుక ఫైవ్ స్టార్ హోటల్ తలదన్నేలా నిర్మాణాలు చేస్తున్నారు. వైసీపీ నాయకులు మఠాలను అద్దెకు తీసుకుని లక్షలు సంపాదిస్తున్నారు.గదులకు వేలకు వేలు వసూలు చేస్తున్నారు. తిరుమలలో విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. తిరుమలలో దారుణ పరిస్థితులు ఉన్నాయి. టీటీడీ ఆస్తులు భక్తులందరూ కాపాడుకోవాలి. శారదా పీఠం ఆక్రమణలు కూల్చేయాలని టీటీడీ ఈఓకు ఫిర్యాదు చేస్తాం. తిరుమలలో అక్రమంగా నిర్మిస్తున్న శారదా పీఠం 6 అంతస్తుల భవనాన్ని కూల్చకపోతే ఒప్పుకునే ప్రసక్తే లేదు జనసేన నేత కిరణ్ రాయల్.



## పెనుమూరులో అలరించిన అర్జున తపస్సు



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పెనుమూరులో వెలసిన ముత్యాలమ్మ గుడిలో గతవారం రోజులు జరుగుతున్న మహాభారత మహోత్సవంలో భాగంగా సోమవారం అర్జున తపస్సు కార్యక్రమం ఎంతగానో అలరించింది. దీంతో అమ్మవారైన ద్రౌపతిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎంప్రయిడ్లు గ్రామానికి చెందిన భక్తులు తపస్సు మాను ఏర్పాటు చేశారు. దీంతో వెంకటేశ్వర నాటే కళామండలి ఆధ్వర్యంలో అర్జునుడి వేషధారంలో ఉన్న రమేష్ తపస్సు మాను నాటకం రక్త కటించారు. తపస్సు మాను వద్ద అర్జునుడు వేషధారణలో ఉన్న మెట్టు మెట్టుకు పద్యాలు , పాటలతో పాడుతూ తన తీసుకొచ్చి నిమ్మకాయలు, విభూది పండు, పుష్పాలను, తపస్ మానూ కింద భక్తితో పూజలు చేస్తున్న మహిళలపై విసురుతూ తపస్సు మానును అవరోధించాడు. ఈ అర్జున తపస్సు భక్తులను ఎంతగానో అలరించాడు. ఈ కార్యక్రమానికి తిలకించేందుకు వందలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణంలో విచ్చేశారు.

## విద్యాభివృద్ధికి దాతలు సహకారం అభినందనీయం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని బలిజపల్లి ఎంపీపీస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులకు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు చేత విద్యా సామాగ్రి అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ చేయడం టిడిపి నాయకుల ఉదార స్వభావకీ నిదర్శనం అన్నారు. దాతలు విద్యాభివృద్ధికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## సీపీఎం చర్చ్ ప్రారంభం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలోని కృష్ణాపురం గ్రామపంచాయతీలో సిపిఎం చర్చ్‌ను ప్రారంభిస్తున్న జైభీమ్ సేన రాష్ట్ర వ్యవస్థాపకులు అధ్యక్షులు పవర్ రామచంద్రన్, సతీమణి విజయ్ కుమారి పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఆ క్రీస్తు సంఘానికి అన్ని రకాలుగా సహాయం చేశారు.

## ఆలయాన్ని కూల్చిన వారిపై చర్యలు తీసుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 6వ వార్డు కొండేటి వారి ఎస్టి కాలనీలో యానాదులు నిర్మించుకుంటున్న గ్రామదేవత అయిన గంగమ్మ తల్లి ఆలయాన్ని కూల్చివేసినారు. యానాదుల ఆచార వ్యవహారాలకు సాంప్రదాయాలకు విశ్వాసానికి ప్రతిరూపమైన ఆలయాన్ని, వారు భక్తి విశ్వాసాలతో పునర్నిర్మాణం చేసుకుంటుంటే, భగవంతుని కార్యానికి సహకరించాల్సిదిపోయి. దుర్మార్గంగా దేవాలయ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి పునర్నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి ఆలయాన్ని వెంకటేష్ అనే వ్యక్తి అతని బావామరిదితో కలసి కూల్చి వేశారు. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి డిమాండ్ చేశారు. కూల్చిన వ్యక్తులు వెంటనే యానాధులకు క్షమాపణ చెప్పి ఆలయాన్ని పునర్నిర్మించకపోతే, యానాదులతో కలసి వారికి మద్దతుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.



# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**నగర కమిషనర్ అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో తొమ్మిది వినతులు అందినట్లు నగర కమిషనర్ డా. జె.అరుణ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ రామకృష్ణుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజారోగ్య విభాగం 4, ఇంజనీరింగ్ విభాగం-3, టౌన్ ప్లానింగ్-1, మెప్మా -1 చొప్పున మొత్తం తొమ్మిది వినతులు అందాయి. వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం లో ప్రజల నుంచి అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి సవితమ్మను సన్మానించిన నాయకులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** సోమవారం అమరావతి సమీపంలో ఉన్న వెలగపూడి సచివాలయంలో బీసీ శాఖ మంత్రివర్యులు సరితమ్మని ఎక్సైజ్ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర గారిని సెక్రెటరీ గురుమూర్తిని కొంతమంది మంత్రులను కలసి పూల బొకే అందించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ మేదర కన్వీనర్ రిటైర్డ్ ఎమ్మార్వో ధూళిపాల ఏసుబాబు,కమిటీ సభ్యులు విఠల్, శంకర్, కిషోర్, హనుమాన్ ప్రసాద్, రాష్ట్ర బీసీ మేదర సాధికార సమితి సభ్యుడుగంటవూర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కి కాశీ విశ్వనాథుని ప్రసాదం

**గాండ్ల, తెలికుల, బీసీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు హరిబాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెదేపా నాయకులు గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల ఐటీ విద్య, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టీజీ శాఖ మంత్రిగా సచివాలయంలో సోమవారం సచివాలయంలో చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి గాండ్ల తెరికుల సాధికార సమితి బిసి తరఫున ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపి వారికి అన్నపూర్ణాదేవి సమేత కాశీ విశ్వనాధుని ప్రసాదం, గంగా జలాన్ని అందజేశారు.





## మహిళా వర్సిటీకి 19 లక్షలు నిధులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్‌కు మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎం నిధులు 19 లక్షలు విడుదల చేశారు. ఈ నిధులను ఆ విభాగపు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జీవనజ్యోతికి ఆ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ భారతి అందజేశారు.

# కబ్జాదారుల నుంచి మా స్థలాన్ని కాపాడండి

**మీడియా ముందు బాధితులు జయరామి రెడ్డి ఆవేదన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత 40 సంవత్సరాలుగా తమ స్వాధీనంలో ఉన్న 90 అంకణాల స్థలాన్ని కబ్జాదారులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కోర్టు నుండి పోలీసు రక్షణ కల్పించాలని ఉత్తర్వులు ఇచ్చిన పట్టించుకోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థల యజమాని బండి వెంకటసుబ్బమ్మ కుమారుడు జయరామిరెడ్డి కోరారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో కబ్జాదారుల నుంచి తమకు రక్షణ కల్పించాలి అంటూ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నగర పరిధిలోని కొర్లగుంట డోర్ నెంబర్ 20-5-746/3లో గత 40 సంవత్సరాలుగా నివాసముంటూ కార్పొరేషన్కు చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు తెలుసు జీవనం సాగిస్తున్నామని చెప్పారు. గతంలో ఇదే స్థలాన్ని యాలమూరి శ్రీనివాసుల రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తులు 1991లో దౌర్జన్యంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో 1996లో కోర్టును ఆశ్రయించామని తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. తర్వాత 2000 సంవత్సరంలో టి.రాజేశ్వరి, మునికమలమ్మ అనే వ్యక్తులు మా స్థలాన్ని తమదంటూ వారు కోర్టులో కేసు వేయగా 2005, 2009లో రెండు సార్లు కోర్టు తమకే అను కూలంగా తీర్పు ఇచ్చిందన్నా రు. లీలామహల్-బస్టాండ్ ప్రధాన మార్గానికి అనుకొని ఉన్న తమ స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయాలని రాజేశ్వరి కుమారుడు గోపికృష్ణ పోలీసులతో కుమ్మక్కై ప్రస్తుతం తమ స్థలంలో నిర్మాణాలు చేసుకుంటుంటే ఆపుతున్నారని, దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ కబ్జాదారుల నుండి తమ స్థలాన్ని కాపాడాలని కోరారు.



## నారా లోకేష్‌ను కలిసిన మైనారిటీ నాయకులు



**కార్వేటి నగనం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సంధాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ బాబు, సచివాలయంలో నాలుగో బ్లాక్ ఛాంబర్‌లో బాధ్యతల స్వీకరణ, మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా లోకేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా లోకేష్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన చిత్తూరు పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సందాని తదితరులు పాల్గొన్నారు.

## డయేరియపై అవగాహన సదస్సు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు స్త్రీ శక్తి భవనంలో సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో డయేరియాపై ప్రత్యేక కార్యక్రమం మండలస్థాయి అధికారులతో సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో వైద్య సిబ్బంది, డయేరియాపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలుషితమైన నీటివలన, దోమలవలన, వీధులలో పైపులు లీకైన అన్ని చోట్ల అప్రమత్తంగా అధికారులు ఉండాలన్నారు, మండలంలోని డయేరియా సూచనలు ప్రజల వద్ద కనిపించిన వెంటనే వైద్య అధికారులు పంచాయతీ అధికారులు అప్రమతమై వైద్య అందించి, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ అధికారులందరిదని ఎంపీడీవో సూచించారు. సమావేశంలో మండల స్తాయి అధికారులు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నాగలక్ష్మి సేవలు మరువలేనివి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేసిన నాగలక్ష్మి సేవలు మరువలేవని మండల విద్యాశాఖ అధికారులు విజయ్‌కుమార్, మనోజ్ కుమార్ తెలిపారు. సోమవారం పదవి వివరణ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షుడు జరిగింది. అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 37 సంవత్సరాలు సేవలందించారని ఈమె సేవలు మరువలేమన్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ వసుమతి దేవి, విజయ్‌కుమార్, ఎస్‌టియు నాయకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయినందుకు

## మొగిల్లీశ్వరునికి ప్రత్యేక పూజలు



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాలెం మండల కేంద్రంలోని మొగిలి పంచాయతీలో ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి జనసేనాని ఉప ముఖ్యమంత్రి అయినందుకు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మొగిలి పంచాయతీలోని జనసైనికులు సోమవారం మొగిలి గుడిలో శ్రీకామాక్షి సమేత మొగిల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సుమారు 300మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రామినెని ప్రశాంత్, ప్రేమ్ సాయి, ప్రణవ్ సాయి, గిరి చిరు, భాస్కర్, బాలాజీ, సత్తిబాబు, కన్నయ్య చెట్టి, విష్ణు, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పుట్టినరోజు వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పాలసముద్రం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు ఈ కార్యక్రమంలో మండల పార్టీ యువత అధ్యక్షులు సోమశేఖర్, సర్పంచ్ రమేష్ యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శాంభ శివన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్, మండల ఐటీడీపి ఉపాధ్యక్షులు నాగరాజు, నియోజకవర్గ యువత కార్య నిర్వాహకార్యదర్శి తంగరాజు, నియోజకవర్గ యువత కార్యనిర్వ కార్యదర్శి హేమాద్రి తిరుమల రాజు, బాలరాజు, కుమార్ పాల్గొన్నారు.

## బీసీ కులాల ఐక్యవేదిక ఆర్థిక సాహాయం

**కోట, మేజర్‌న్యూస్:** కోటలోని దళిత వాడకు చెందిన ఈన్నమాల కార్తీక్ సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు శనివారం ప్రమాదవశాస్తూ గాయపడి మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులకు సోమవారం కోటలోని బీసీ కులాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో



రూ.5వేలు అంత్యక్రియలకు అందజేశారు కమిటీ అధ్యక్షులు మర్లపల్లి గోపికృష్ణ చేతుల మీదుగాఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి సి కులాల ఐక్యవేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరసిద్ధుని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారిని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సోమవారం దర్శించుకున్నారు. ప్రమాణ స్వీకారం తర్వాత మొట్ట మొదటిసారిగా కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఈవో ఎ.వెంకటేశు, ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, వేదపండితులు,అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మొదటిసారి స్వామివారి బంగారు ధ్వజ స్తంభాన్ని ప్రదక్షణ చేసుకొన్న తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలుఅభిషేకం నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చేత అశ్వరచన చేసిన అనంతరం ఆలయ ఈఓ ఏ.వెంకటేశు చేతు



లు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు, అందజేశారు. అలాగే ప్రధాన ఆలయ అనుబంధ ఆలయాలు అయిన మరగదాంబిక సమేత మాణికంటేశ్వర స్వామివారిని, వరధారాజులు స్వామివారిని, సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని, దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలనే కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ వెల్లడించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ సురేంద్ర బాబు (మణి నాయుడు)కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, పూర్ణ చంద్ర రావు, నరసింహులు నాయుడు, హరిబాబు నాయుడు, నాగేశ్వరరావు, బంగారు పాళ్యం మండలం టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు తదితరలుపాల్గొన్నారు.



## మొక్కులు తీర్చుకున్న తెదేపా అభిమానులు

**రామకుప్పం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో పూల వ్యాపారస్తుల సంఘం వారు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అత్యధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలని మొక్కుకున్న మొక్కులకు సోమవారం స్థానిక అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో నూట ఒక్క టెంకాయలు కొట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయంలో నారా చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చన అభిషేక కార్యక్రమాల నిర్వహించి స్థానిక ఎన్డీఏ నేతలను పూలమాలలతో దృశ్యాలవులతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు, మనస్వామి మండలపార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, ప్రముఖ నేతలు సీతాపతి రామమూర్తి, పట్ల నారాయణ, నందారెడ్డి, గంటల గౌడు, మహమ్మద్ రఫీ, జయశంకర్, రామకృష్ణప్ప, నాగరాజు, గంటరెడ్డి, శ్రీరాములు రెడ్డి, అక్బర్ సలాం, రాజా సింహ, హరీష్, వెంకటేష్, పద్మనాభ రెడ్డి, అలివేలు మంగమ్మ, పద్మమ్మ, దయానందం, వెంకటరమణ, సుబ్రీ బాలరాజు డాక్టర్ సాగర్‌రెడ్డి, నరసింహులు, మంజునాథ్, నిర్వాహకులు పద్మమ్మ, బషీర్ నాగమ్మ, నాగరత్నమ్మ, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేడుకగా క్రియా యూనివర్సిటీ స్నాతకోత్సవం

### ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్ర మాజీ ప్రిన్సిపాల్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ విజయరాఘవన్




**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:**

శ్రీసిటీలోని క్రియా యూనివర్సిటీ స్నాతకోత్సవం-2024 కన్నుల పండుగగా నిర్వహించారు. కేంద్ర మాజీ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ డాక్టర్ కె.విజయరాఘవన్ ముఖ్య అతిధిగా పాల్గొని క్రియా విశ్వ విద్యాలయ యూజీ,పీజీ విద్యార్థులు,ఐఎఫ్ఎంఆర్ గ్రాడ్యుయేట్ బిజినెస్ స్కూల్ రెండు,మూడు సంవత్సరాల ఎంబీఏ విద్యార్థులు, క్రియా, చెన్నై యూనివర్సిటీ పిహెచ్‌డి విద్యార్థులు మొత్తం 350 మందికి డిగ్రీలు, అవార్డులు ప్రదానం చేశారు. దీంతో పాటు, జెరూసలేం లోని హిబ్రూ యూనివర్శిటీలో హ్యూమనిస్టిక్ స్టడీస్ ప్రొఫెసర్ డేవిడ్ షుల్‌మాన్ రెనీ లాంగ్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ రుక్మిణి బెనర్జీలకు వారివారి రంగాలలో విశేషమైన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేశారు. క్రియా యూనివర్సిటీ ఛాన్సలర్ లక్ష్మీ నారాయణన్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు, ఐఎఫ్ఎంఆర్ డీన్ ప్రొఫెసర్ లక్ష్మీ కుమార్, అకడమిక్ డీన్ డాక్టర్ పృథ్వీ దత్తా చంద్ర శోభి, రీసెర్చ్ విభాగం డీన్ ప్రొఫెసర్ శివకుమార్ శ్రీనివాసన్, ఇతర క్రియా అధికారుల సమక్షంలో పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్రియా విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఛాన్సలర్ ఎన్.వాఘుల్‌కు నివాళులర్పించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు,ఆశాజనిక భవిష్యత్తు కోసం వాఘుల్ నాయకత్వంలో క్రియా స్థాపించబడిందన్నారు.

ఈ రోజు ఆయన లేకున్నా లక్ష్యం నెరవేరిందన్నారు. సామాజిక, ఆర్థిక పురోగతికి సంబందించిన సవాళ్లను ఎదుర్కొనే మనస్తత్వంతో పాటు సంకల్పం, నైపుణ్యాలు, వనరులు కలిగిన రానున్న తరాల నాయకులను పెంపొందించడం తమ విద్యా విధానం విశిష్టతగా ఆమె అభివర్ణించారు. విద్యార్థుల ఉతీర్ణతతో పాటు ప్రపంచ వ్యాప్త పరిజ్ఞానానికి, వివిధ సమస్యల పరిష్కారం కనుగొనేందుకు ధీటుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు క్రియా ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ విజయ రాఘవన్ పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విభిన్న దృక్కోణాల విద్యా ప్రాముఖ్యతను వివరించారు. నేటి ప్రపంచాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి మూడు రకాల వ్యక్తులు అవసరం అన్నారు. ఇందులో ప్రతి తరగతిలో ముందు వరుసలో కూర్చుని పాఠ్యాంశాల పట్ల బాగా పట్టు సాధించేవారు, మధ్య వరుసలో కూర్చొని ఎక్కువ సమయం బయట చూసేవారు, చివరి వరుసలో కూర్చొని ఎక్కువ సమయం బయట గడిపేవారుగా పేర్కొన్నారు. ఇలా విభిన్న దృక్కోణాలు కలిగిన మీరంతా కలిసి పనిచేస్తే భవిష్యత్తు మీదే అంటూ విద్యార్థులలో స్ఫూర్తి నింపారు.

# టీటీడీ ట్రస్ట్‌లకు రూ.20 లక్షల విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** జార్ఖండ్‌కు చెందిన సరళా ఇంజినీరింగ్ లిమిటెడ్ టీటీడీ ట్రస్టులకు రూ.20 లక్షలు విరాళంగా అందింది. ఎస్వీబీసీ ట్రస్ట్‌కు రూ.10 లక్షలు, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.10 లక్షలు అందించారు. సంస్థ ప్రతినిధి తిరుపతికి చెందిన రాఘవేంద్ర సోమవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు డిడిలను అందజేశారు.

## వరసిద్ధునికి మొక్కులు చెల్లించుకున్న

# ఉభయదారులు కాకర్ల హేమాద్రి నాయుడు కుటుంబ సభ్యులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం వద్ద అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ అతిధిగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంచిపెట్టారు మురళీమోహన్ పూతలపట్టు శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటి సారి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనంకు విచ్చేసిన ఆయన దర్శనంతరం విఘ్నేశ్వరుడి సన్న.దిలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదంవితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు ఆలయ ఉభయదారులైన కాకర్ల హేమాద్రి నాయుడు, అతని కుటుంబ సభ్యులు రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు, పూతలపట్టు ఎమ్మెల్యేగా డాక్టర్ కలికిరి మురళీమోహన్ కావాలని శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని వేడుకున్నారు. గెలిచిన అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి కుటుంబ సమేతంగా అంగప్రదీక్షణ నిర్వహిస్తామని, 9 వారాల పాటు అన్నప్రసాదం వితరణ చేస్తామని కోరిన కోర్కెలు



తీర్చిన స్వామి వారికి హేమాద్రి నాయుడు వారి కుటుంబ సభ్యులు అంగప్రదీక్షణ చేసి అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే స్వయంగా తన చేతుల మీదుగా ప్రారంభించి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్, కాణిపాకం ఆలయ ఉభయదారులు హేమాద్రి నాయుడు, అతని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో

# శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి



ప్రత్యేక అలంకరణలో
శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి భక్తులు విశేష పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పాఠశాలకు బాబు పవన్ ఫొటోలు అందజేత

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ టిడిపి నేతలు వారి ఇరువురి ఫోటోలను సోమవారం 45వ వార్డు తమ్మివాణి గుంట గవర్నమెంట్ పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టరి ఇన్చార్జి మునిశేఖర్ రాయల్, యూనిట్ ఇన్చార్జి మధు యాదవ్, జగన్నాథం, సుజాత, సూరిబాబు, మైసమ్మ, సుబ్బు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు పాఠశాలలో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఏదైనా సంస్థ ఉంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# శ్రీవారిని దర్శించుకున్న మాజీ క్రికెటర్ చాముండేశ్వర నాథ్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ క్రికెటర్ చాముండేశ్వర నాథ్ దర్శించుకు న్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ క్రికెటర్ చాముండేశ్వర నాథ్ మీడియాతో మాట్లాడుతూ ఆస్ట్రేలియాతో జరగనున్న సెమీ ఫైనల్ మ్యాచ్ చాలా టఫ్‌గా ఉంటుందన్నారు. అఫ్ఘానిస్థాన్‌తో ఆస్ట్రేలియా ఓడింది కబ్బటి ముఖ్యమైన మ్యాచుల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చాలా జాగ్రత్తగా ఆడాలని సూచించారు. ఈ మాచ్‌లో ఓడిన ఇండియాకు వచ్చిన ఇబ్బంది ఏమి లేదన్నారు. ఇండియా సెమీస్‌కు చేరుకుంది, ట్రోఫీ కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్పష్టం చేశారు.

# అందరి సహకారంతో కాణిపాకం ఆలయ అభివృద్ధికి కృషి

- **సమీక్షా సమావేశంలో కాణిపాకం ఆలయం రూపురేఖలు మార్చేలా నిర్ణయాలు**
- **భక్తులకు ఆధ్యాత్మిక భావన కల్పించేలా అధికారులు విభూధి, వస్త్ర ధారణతో ఉండాలని**
- **భక్తుల పట్ల అధికారులు, సిబ్బంది గౌరవప్రదంగా స్వామి వారి నామంతో నడిపించాలి**
- **యాభై ఏళ్ళులను దృష్టిలో ఉంచుకుని కాణిపాకం ఆలయంను అభివృద్ధి చేస్తా**
- **మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా**
- **పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు దాతలు,ఆలయ ఉభయదార్లు,ఆలయ అధికార్లు, స్థానికులు,వంటి అందరి సహకారం తో ఆలయాన్ని మరెంత అభివృద్ధికి కృషి చేస్తానని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయ అధికార్లుతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశ మందిరంలో ఆలయ ఈవో ఎ. వెంకటేశు అధ్యక్షత నసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలయాభివృద్ధికి అందురు సహరించాలన్నారు. అలాగే కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయంలో భక్తులకు ఆధ్యాత్మిక భావన కలిగించే విధంగా అధికారుల వస్త్ర ధారణ ఉండాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాణిపాకం ఆలయ సమావేశ మందిరంలో ఆలయ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మురళిమోహన్ నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆలయంలో జరుగుతున్న రోజు వారి కార్యక్రమాలపై అధికారులతో ఎమ్మెల్యే ఆరా తీయడంతో పాటు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తులకు, సామాన్య భక్తులకు కల్పించే సౌఖర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కాణిపాకం ఆలయ అభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలు చేసారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ మీడియాతో మాట్లాడుతూ... పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన ఘనత విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో పాటుగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం ఉన్న స్థలానికి ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి స్వామి వారిని దర్శించుకుని అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకూ కాణిపాకం ఆలయంలో మార్పుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ముందుగా ఆలయంలో మార్పులు అధికారుల నుండే మొదలు పెడుతున్నామని, అందుకే ఆలయంకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక భావన కల్పించే విధంగా అధికారులు, సిబ్బంది మంచి వస్త్ర ధారణతో పాటుగా విభూతి తిలకంతో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మరో యాభై సంవత్సరాలు దృష్టిలో ఉంచుకుని కాణిపాక ఆలయంలో భక్తులకు





అందించాల్సిన సౌఖర్యాలపై చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలయంలో భక్తులకు అవసరం అయ్యే సౌకర్యాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాంమని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దేవస్థానంలో జరుగుతున్న కార్యక్రమాలపై కూలంకూషంగా చర్చించడంతో పాటుగా, భక్తుల పట్ల గౌరవప్రదంగా ప్రవర్తిస్తూ స్వామి వారి నామంతో భక్తులను నడిపించే అధికారులు వ్యవహరించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆలయంలో సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఉట్టిపడేలాగా అధికారులంతా పని చేయాలని తెలిపామన్నారు. వస్త్ర ధారణ సిబ్బందికి మరింత భాధ్యతను గుర్తు చేస్తుందని, గత కొద్ది సంవత్సరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా మాస్టర్ ప్లాన్ పెండింగ్ లో ఉంచడం జరిగిందని, అయితే మాస్టర్ ప్లాన్ అమలు చేసే విధంగా తీసుకోవాల్సిన విషయాలపై ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. కాణిపాకం ఆలయ పాలన కొత్త పొంతలు తొక్కబోతుందని, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రూపురేఖలు మార్చబోతున్నామని తెలిపారు. అధికారులు ఎంత ముఖ్యమో, ఉభయదారులు కూడా అంతే ముఖ్యమని, ఆలయంలో జరిగే కార్యక్రమాల్లో ఉభయదారులకు భాగస్వాములు చేస్తామన్నారు. పారిశుధ్యం మీద శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించామని, పార్కింగ్ సమస్య లేకుండా చూడాలని సూచించారు. అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించాలని ఎమ్మెల్యే మురళిమోహన్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా విఘ్నేశ్వరుడు సంపూర్ణమైన ఆశీస్సులు తనపై, ప్రజలపై ఎమ్మెల్యే మురళిమోహన్ ఉండాలన్నారు.

**- ఐరాల, మేజర్‌న్యూస్**

## నూతన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన కమిషనర్



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సుమిత్ కుమార్‌ని నగర కమిషనర్ డా.జె అరుణ పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నూతన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కమీషనర్ వెంట సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంఈ గోమతి ఇతర అధికారులు ఉన్నారు.

## మంత్రి లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఫ్యాప్టో సంఘ నాయకులు



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నూతన విద్యాశాఖా మంత్రి నారాలోకేష్ బాబును సోమవారం విజయవాడలోని మంత్రి చాంబర్లో ఫ్యాప్టో చైర్మన్ ఎల్ సాయి శ్రీనివాస్, సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీర్ఘ కాలంగా పరిష్కారం కానీ ప్రభుత్వ ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందించారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

**మరో మారు పిఎస్4 హోటల్లో హెల్త్ ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ**
**ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్వేష్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నగరంలోని పిఎస్4 హోటల్లో నగరపాలక సంస్థ, ఫుడ్ సేఫ్టీ అధికారులు కమిషనర్ అదితి సింగ్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం మరోమారు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ తిరుమల బైపాస్ రోడ్డులోని పెరంబుర్ శ్రీశ్రీనివాస హోటల్‌పై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ నెల 20వ తేదీన తనిఖీ చేసి సీజ్ చేశామన్నారు. తనిఖీలు కనుగొన్న లోపాలను సరిదిద్దుకోవాల్సిందిగా నోటీసులు ఇచ్చామన్నారు. వారు హోటల్ నందు తనిఖీల్లో తెలిపిన లోపాలను సరిదిద్ది తిరిగి తెరుచుకునేందుకు అనుమతి సోమవారం కమిషనర్ అదితి సింగ్ ను కోరారని అన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం తమ సిబ్బందితో పాటు, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి తో కలిసి హోటలను తనిఖీ చేశామన్నారు. హోటల్లో వారు తగిన విధంగా లోపాలను సరిదిద్దుట గమనించి వారికి మరి కొన్ని సూచనలు చేశామని అన్నారు. వారు రెండు రోజులకు ఒక మారు పెస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని, గోడలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, కిచెన్ నందు మూతలు కలిగిన పాత్రలు వాడాలని సూచించామని అన్నారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, కోల్డ్ స్టోరేజ్ సరైన పద్ధతిలో అమలు చేయాలని, వంట మనుషులు, పనిచేయువారు ఎలాంటి అంటూ వ్యాధులు లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించి సర్టిఫికెట్లు పొందాలని పొందాలని సూచించమని అన్నారు. వినియోదారులకు నాణ్యమైన ఫుడ్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ సిబ్బంది, ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది కలిసి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని, నగరంలో తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిఎస్4 హోటల్ సీలు తీసి ఓపెన్ చేయడం జరిగిందని, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి హోటల్లో తీసిన ఆహార పదార్థాలు శాంపుల్స్ హైదరాబాదు నాచారం ల్యాబ్ కి వెళ్ళాయని, మూడు వారాల లోపల రిపోర్ట్స్ వస్తాయని, అందులో ఏమైనా లోపాలు ఉన్నట్లు వస్తే వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కోర్టులో కేస్ వేస్తారని హెల్త్ ఆఫీసర్ తెలిపారు. ఆయన వెంట శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతీ ఉన్నారు.





## శ్రీవారిని సేవలో పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యేలు భూమా అఖిల ప్రియ., బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్కేకే రంగారావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం శ్రీవారికి మొక్కులు చెల్లించుకోవడానికి తిరుమలకు వచ్చామని తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలని బావించి ఎన్డీఏ కూటమికి 164 సీట్లు ఇచ్చి ప్రజలు పట్టంగట్టారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నష్టపోయిన రాష్ట్రం నేడు రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబుతో పాటుగా ఎమ్మెల్యేలంతా కష్టపడతామన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటం తగదన్నారు. రిషికొండ ప్యాలెస్ లాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్న ఆమె అందుకే ప్రజలు, భగవంతుడు గత పాలకులకు బుద్ధి చెప్పారని అన్నారు. అలాంటి అరాచకాలకు మా ప్రభుత్వం స్వస్తి చెప్పిందని స్పష్టం చేశారు.





## వైభవంగా మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మృత్యుంజయ స్వామికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర స్వామికి పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం మృత్యుంజయ స్వామికి పాలు, పెరుగు పంచామృతం, చందనం, విభూది, పచ్చ కర్పూరలతో మృత్యుంజయ స్వామికి వైభవంగా అభిషేకం నిర్వహిం చారు. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో మృత్యుంజయ స్వామిని శోభ మయంగా అలంకరించి దీపదూప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా హర. హర. మహాదేవ శంభో. శంకర ఓం నమశ్శివాయ. నామస్మరణతో తోమారుమోగింది.



## ఏనుగులు దాడిలో దేవస్థానం గేటు ధ్వంసం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు సమీపంలోని జలకంటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి ఏనుగులు దాడి చేసి ఆలయ రూమ్ గోడలు, ఆలయానికి అమర్చిన ఇనుప గేటు ధ్వంసం చేశాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు 30 వేలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందన్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి ఆలయం వైపు ఏనుగులు రాకుండా నివారణా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు అటవీ అధికారులను కోరారు.





## మాజీ సీఎం ఫొటోను తొలగించిన టీడీపీ నాయకులు

**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** తిరుపతిలోని 45 వార్డు తుమ్మ వాణిగుంట గవర్నమెంట్ స్కూల్లోనేఎలిమెంటరీ పాఠశాలవారికి హైస్కూల్ స్కూల్ వాటర్ ప్లాంట్లో మాజీ జగన్మోహన్ రెడ్డి ఫోటోని తొలగించలేదని టిడిపి నాయకులు తొలగించారు. 45వ వార్డు ఇన్‌చార్జి మునిశేఖర్ రాయల్ యూనిట్ ఇన్చార్జి మధు యాదవ్, జగన్నాథం సుజాత సూరిబాబు మైసమ్మ సుబ్బు, వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది ముఖ్యంగా స్కూల్లో సమస్యలు అడిగి తెలుసుకుని వారు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది.




# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి
- విద్యార్థులకు ధ్రువపత్రాలు వెంటనే మంజూరు చేయండి
- ఫిర్యాదులకు రసీప్ట్ ( రసీదులు) తప్పకుండా ఇవ్వండి.
- గంజాయి నిర్మూలనపై చర్యల చేపట్టండి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అధికారులు సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అధికారులను ఆదేశించారు. సోమవారం చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన "మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులకు రసీదులు ఇచ్చి, రికార్డులు నమోదు చేయాలన్నారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ ఫిర్యాదు పై తీసుకున్న చర్యల నివేదికను ఫిర్యాదుదారులకు అందజేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలో చేరేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అందజేయాలని కోరారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలపై రెవెన్యూ రికార్డులను, కొనుగోలు డాక్యుమెంట్లను మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ పథకాలను మంజూరు చేయించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో చంద్రగిరి మండల ప్రజలు ప్రధానంగా నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండు సమస్య, గతంలో రేణిగుంట– చంద్రగిరి ప్రాంతాల మధ్య తిరిగే టౌన్ సర్వీసులను పునరుద్ధించాలని కోరారు. చంద్రగిరిలో గంజాయి, డ్రగ్స్ ను పూర్తిగా అరికట్టాలని కొంతమంది తల్లిదండ్రులు ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు.

**గంజాయి రహిత చంద్రగిరిగా తీర్చిదిద్దుతా...**

గత ప్రభుత్వ హయాంలో చంద్రగిరి పట్టణంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వినియోగించడం వల్ల యువత జీవితాలను నాశనం చేసుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. యువతను సన్మార్గంలో నడిపించడం కోసం చంద్రగిరిని గంజాయి డ్రగ్స్ రహిత చంద్రగిరిగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. గంజాయి డ్రగ్స్ చంద్రగిరి లో ఎక్కడెక్కడ అమ్మకాలు సాగిస్తున్నారు. ఎవరెవరు అమ్ముతున్నారు. అనే విషయాలను ఆధారాలతో అధికారులకు ఇస్తాను పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పై అనితను ఆదేశించారు. యువతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సాయి ప్రసాద్, తాశీల్దారు మారుతి, సర్పంచ్ రూప రామ్మూర్తి, ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# విద్యా సమాగ్రి పంపిణీ



**తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్ :** పాకాల మండలం, అచ్చమ్మ అగ్రహారం ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన విద్యా కిట్లను, హెచ్. ఎం అనగల్లు జార్జి, ఉపాధ్యాయుల సమక్షంలో ప్రస్తుత గ్రామ పంచాయతీ సర్పంచ్ పొలకల చెంగలరాయులు చేతుల మీదుగా సోమవారం విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు, పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొలకల చెంగలరాయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఐదు పథకాలపై సంతకాలు చేసి జీవోలు విడుదలచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. నారా చంద్రబాబు నాయుడుకి ఉన్న ముందు చూపుతో విద్యారంగం అభివృద్ధి కోసం చెప్పిన మాట ప్రకారం డీఎస్సీపై మొదటి సంతకం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల సీనియర్ నాయకులు బొల్లినేని మహేష్ కుమార్, స్కూల్ ఛైర్మెన్ శ్రీదేవీ, బొల్లినేని లక్ష్మీపతి నాయుడు, జగదీష్, శివాజీ, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ మెంబెర్స్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా నిర్మూలనపై అవగాహన



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ స్థాయిలో వార్డు సచివాలయ సెక్రటరీలకు డయేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయ సిబ్బంది తమ తమ సచివాలయ పరిధిలోని ప్రజల వద్దకు వెళ్లి రక్షించండి-నిరోధించండి - చికిత్స చేయించండి అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ జూలై ఒకటో తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ మరియు జింక్ ప్యాకెట్లను అందించడం, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుద్ధ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండడం, డయేరియా నిర్మూలనలో పరిశుద్ధమైన మంచినీరు సేవించడం, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, పబ్లిక్, కమ్యూనిటీ మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకొనుటకు చర్యలు తీసుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి కోరారు. పై విధమైన చర్యల గూర్చి ప్రజలలో అవగాహన పెంపొందించడం ద్వారా డయేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

# ఎంప్లాయబిలిటీ స్కిల్స్ వర్క్ షాపు ప్రారంభం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీప ద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆరు రోజులు పాటు తలపెట్టిన ఎంప్లాయ బిలిటీ స్కిల్స్ వర్క్ షాపు సోమవారం ప్రారంభించారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, నాందీ ఫౌండేషన్ సంయుక్తంగా



నిర్వహిం చే ఈ వర్క్ షాప్‌ను మహిళా వర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ వర్క్ షాప్ లో విద్యార్థులకు లైఫ్, స్పాట్, కమ్యూనికే షన్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్‌పై వివిధ అంశాలలో అవగాహన కల్పించారు. ఇందులో భాగం గా 18 అంశాలపై విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్స న్‌గా వైరజినిసౌమ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలకు బహిరంగ వేలం ప్రకటన

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న గొల్లపల్లి పంచాయతీ, పెద్ద గొల్లపల్లి గ్రామంలో నెలకొని ఉన్న శ్రీ వళ్ళీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం ఆడికృతిక బ్రహ్మోత్సవములకు బహిరంగ వేలం నిర్వహించుటకు ఆలయ కార్యనిర్వాహకులు



సోమవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ జూలై నెల 17వ తేదీ నుండి ఆడి నెల ప్రారంభం రోజు నుండి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని. జూలై 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఆడికృతిక బ్రహ్మోత్సవాలములు జరుగునని, అందుకుగాను లడ్డు ప్రసాదం, తలనీలాలు, అంగళ్ళ గేటు వంటి వాటిని పొందుటకు గాను ఈనెల 29 వ తేదీ శనివారం నాడు ఉదయం 11 గంటలకు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొన్నవారు పదివేల రూపాయలను డిపాజిట్ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

# రైతులకు ఉచిత విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**వెంకటగిరి మేజర్‌న్యూస్:** వెంకటగిరి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను స్థానిక శాసన సభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ, 2014 నుంచి 19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు సబ్సిడీతో అందించి, అన్ని విధాలుగా అదుకున్నామని కురుగొండ్ల తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 5 ఏళ్లలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందని ఆరోపించారు. వైసిపి హయాంలో రైతులకు కనీసం మందులు సరఫరా చేయలేక పోయారని, సబ్సిడీలో విత్తనాలు, పరికరాలు, పనిముట్లు ఇచ్చిన దాఖలాలు కూడా లేవని విమర్శించారు. అల్తూరుపాడు రిజర్వాయర్ పనులను కడప మనుషులకు ఇచ్చి అతీ గతీ లేకుండా చేశారని దుయ్యబట్టారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వెంకటగిరి నియజకవర్గం అంతటా 195 ట్రాక్టర్లను సబ్సిడీలో ఇచ్చామని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి చేతకాని పరిపాలన వల్ల రాష్ట్రంలోని అన్ని రంగాలు నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. అయిదు సంవత్సరాల వైసిపి విధ్వంస రాజకీయాన్ని గమనించిన ప్రజలు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బుద్ది చెప్పి ఇంటికి పంపించారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రైతులను అన్నివిధాలా ఆదుకుంటామని, సబ్సిడీలో ట్రాక్టర్లు, పనిముట్లను అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# నీట్ స్కాంపై సమగ్ర విచారణ చేపట్టాలి

**- కుట్ర దారులపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ఓ నిరసన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2024 నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన స్కాంపై సమగ్ర విచారణ చేపట్టి పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యాసంస్థ జిల్లా కార్యదర్శి ఆర్ ఆష డిమాండ్ చేశారు. నీట్ స్కాంపై సమగ్ర విచారణ చేపట్టి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పిడిఎస్ఓ ఆధ్వర్యంలో ఎం ఆర్ పల్లి కూడలి వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆర్ ఆష మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ లో రోజుకు ఒక కొత్త కోణంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. పరీక్షకు ఒకరోజు ముందే ప్రశ్నా పత్రం సోషల్ మీడియాలో ఎలా లీక్ అయింది.?అని ప్రశ్నించారు దేశంలో 67 మంది విద్యార్థులకు 720/720 మార్కులు ఎలా వచ్చాయి.? సమాధానం చెప్పాలన్నారు. ఈ ఫలితాలలో ఆరుగురు ఒకే సెంటర్ విద్యార్థులు కావడం గమనర్హం. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమాజం చెప్పాలని, బీహార్, గుజరాత్ లో జరిగిన పేపర్ లీకేజీ ఘటనలపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహిస్తున్న నీట్, సియుఇటి తరహా పరీక్షలను రద్దు చేసి వైద్య విద్య ప్రవేశ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి ఇవ్వాలని కోరారు. తిరిగి మరల నీట్ పరీక్ష నిర్వహించే వరకు కౌన్సిలింగ్ ను వాయిదా వేయాలన్నారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు న్యాయం చేయుటకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ నాయకులు త్రివేణి, సుచిత్ర నీట్ విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు విద్యాసమాగ్రి పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని అగ్గిచేనుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు వివిధ రకాలైన విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ లు మహేశ్వరరావు, దామోదరం, పాఠశాల కమిటీ చైర్మన్ శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్బర్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యా సమాగ్రిని పంపిణీ చేస్తున్న మోహన మురళి



# డయేరియాపై విద్యార్ధులకు అవగాహన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామపంచాయతీ మండల పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయులు గణేష్ సమక్షంలో విధ్యార్థిని,విద్యార్థులకు డయేరియా పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యం.యల్.హెచ్.పి నీరజ మాట్లాడుతూ డయేరియా వచ్చినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి పిల్లలకు తెలియజేశారు. వేడి ఆహారము మాత్రమే తీసుకోవాలని, ఈగలు ముసిరిన ఆహార పదార్థాలు తినరాదని,వాతావరణ పరిస్థితులు రిత్యా మంచినీటిని వేడిచేసుకొని త్రాగాలని,బయట నిల్వ ఉంచిన పదార్థాలను తినకూడదని,ఎవరికైనా వాంతులు, విరేచనాలు అవుతుంటే వెంటనే సమీపం లోని ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాలని,ఈ జాగ్రత్తలను ఇంటిల్లిపాది పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉషా, ఆశకార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అనుమానస్పదంగా ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుమూరు మండలం గుత్తా వాండ్ల ఊరు పంచాయతీ లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు విరాళాలు ఉన్నాయి. గుత్తావాండ్ల ఊరు గ్రామానికి చెందిన కృష్ణమ నాయుడు(55) అనే వ్యక్తి చిత్తూరు పెనుమూరు మార్గమధ్యంలోని గుత్తావాండ్ల ఊరు పంచాయతీ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇతని భార్య భారతి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడని, ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉన్నాడని, సోమవారం భార్య భారతి తో కలిసి కృష్ణ నాయుడు



వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాడు. అయితే అక్కడ ఏమి జరిగిందో ఏమో తెలియదు గానీ భార్య భారతిని గట్టుపై తోసేసి తాను బావిలో దూకేసాడని బోరున వినిపిస్తూ స్థానికులకు సమాచారం అందించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పెనుమూరు ఎస్ఐ లోకేష్ అగ్నిమాపక సిబ్బంది సహాయంతో బావిలో పడి మృతి చెందిన కృష్ణం నాయుడు మృతదేహాన్ని వెలికి తీశారు. దీంతో మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలుగుదేశం కార్యకర్త సురేష్‌కు పరామర్శ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని పిల్లమేడు తెలుగు యువత నాయకుడు మెరిమి సురేష్‌ని టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు పరామర్శించారు. మండలం పిల్లమేడు గ్రామ హరిజనవాడకు చెందిన మెరిమి సురేష్ మోటార్ సైకిల్ లో వెళ్తుండగా యాక్సిడెంట్ గురైయి కాలు విరిగిపోవడంతో తలకు బలమైన గాయం తగలడంతో ప్రధమ చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తిలో ఏరియా హాస్పిటల్‌లో అంబులెన్స్ ద్వారా వెళ్లి ప్రధమ చికిత్స పొంది, అనంతరం తిరుపతిలోని రమాదేవి హాస్పిటల్‌లో చేరి ఆర్థిక ఇబ్బందులు వల్ల అక్కడి నుండి బర్డ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అక్కడికి చేరుకున్న గాలి మురళి నాయుడు సురేష్‌ను పరామర్శించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి మీ కుటుంబానికి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పెయ్యిల కస్తూరయ్య, పెయ్యిల విజయ్ కుమార్, మోనీస్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



టీడీపీ కార్యకర్తతో గాలి మురళి నాయుడు

## ఎమ్మెల్యేగా సుధీర్ ప్రమాణంతో వెంకన్నకు మొక్కులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చోడవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్తలు తండ్రి బొజ్జల ఆశయాల సాధనతో పాటు ఆయన చివరి కోరికను నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్నికల బరిలో దిగి శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో అత్యధిక మెజారిటీతో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపొందారు. ఈ క్రమంలో ఆయన గెలవాలని.. ఎమ్మెల్యే హోదాలో అసెంబ్లీలో మొట్ట మొదటి సారిగా కాలుపెట్టి ప్రమాణం చెయ్యాలని వెంకన్నకు మొక్కుకున్నారు. చోడవరం పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రయ్య, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ లు. వారి కోరిక నెరవేరడంతో సోమవారం తిరుమల వెంకన్నకు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వీరితో పాటు మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, జనార్ధన్ రెడ్డి, చిన్నారి మైథిలి కూడా వెంకన్నను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## అంటు వ్యాధులపై జాగ్రత్త వహించండి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మెడికల్ సిబ్బంది. పారిశుధ్యం. మంచి నీటి సరఫరా అంటు వ్యాధుల పట్ల, అతిసారంపై సమీక్షించి సూచనలు, మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ ఈవో పిఆర్‌డిఏఈ ఆర్డబ్ల్యూఎస్ వైద్యాధికారి, ఐసిడిఎస్ మండల సూపర్వైజర్స్, పంచాయతి కార్యదర్సులు, ఇంజనీరింగ్ సహాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారిని సేవలో పలువురు తెలంగాణ ప్రజాప్రతినిధులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని పలువురు తెలంగాణ ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ విరామ సమయంలో తెలంగాణ ఎమ్మెల్సీ సుంకర రాజు, తెలంగాణ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావులు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## ఉత్తమ టిడిపి కార్యకర్తగా పూజారి నాగరాజు

**ఎస్‌ఆర్ పురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ఉత్తమ సేవలను గుర్తించి పూజారి నాగరాజును ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అభినందించారు ఎస్‌ఆర్ పురం మండలం, తయ్యూరు గ్రామానికి పూజారి నాగరాజు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ, కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నందుకు, ఉత్తమ కార్యకర్తగా, ప్రశంస పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే నాగరాజును శాలువాతో సన్మానించారు అలాగే ఎన్నికల్లో పూజారి నాగరాజు పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు మెజారిటీ తెప్పించినందుకు పూజారి నాగరాజును అభినందించారు.. అనంతరం ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ ఎన్నికల్లో నా గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని కార్యకర్తలకు ఎమ్మెల్యే తామస్ భరోసా ఇచ్చారు



## స్కూటర్‌ను డీ కొన్న జేసీబీ - ఒకరికి గాయాలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని దుర్గసముద్రం గ్రామపంచాయతి డి.రాజులూరు సమీపంలో గల కే.పి.యల్ గ్రౌండ్ ముందర సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో వెంకటప్ప గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి.పలమనేరు మండలం జల్లిపేటకు చెందిన కదిరప్ప కుమారుడు వెంకటప్ప తన సొంతపనుల నిమిత్తం ద్విచక్ర వా హనంలో పలమనేరు నుండి చౌడేపల్లికి వెళ్తున్నాడు. అదే సమయంలో చౌడేపల్లి వైపు నుండి రాయలపేట వైపు వెళ్తున్న జేసిబి ఎదురుగా వస్తున్న ద్విచక్రవానాన్ని డీ కొంది. ద్విచక్రవాహనంలో వస్తున్న జల్లిపేటకు చెందిన వెంకటప్పకు మోకాలికి బలమైన గాయమైంది. స్థానికులు వెంటనే క్షతగాత్రుని ప్రత్యేక వాహనంలో తిరుపతికి తీసుకొని వెళ్ళారు.

# భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న భవన ఇతర నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు సీనియర్ నాయకులు పి.వెంకటరత్నం, ఆర్.వెంకయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపురం లోని ఐఎఫ్టియు కార్యాలయంలో ఉదయం ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టీయు అనుబంధం) సమావేశం అశోక్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పి. వెంకటరత్నం,ఆర్. వెంకయ్యలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూలి పనులు చేసుకుని దీవించే భవన ఇతర నిర్మాణ రంగాల కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. భవన నిర్మాణాల సమయంలో ప్రమాదవశాత్తు పై నుండి కిందపడి తీవ్ర గాయాలతో అవయవాలు కోల్పోయిన వారికి కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం కోల్పోతున్న వారికి సరైన భద్రత లేకుండా పోయిందన్నారు. భవన ఇతర నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి వాటిని సక్రమంగా బాధితులకు అందేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కార్మికుల పూర్తి వివరాలను లేబర్ అధికారులు సేకరించాలని ఎప్పటికప్పుడు వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతికి వచ్చి ఇక్కడ కూలీ పనులు చేసుకుంటూ ప్రమాదవశాత్తు మృత్యువాత పడి అనాధ శవాలుగా మారిపోతున్న వారు కూడా ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ప్రమాద బీమా,సహజ మరణాలకు సైతం ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఉపాధిని దూరం చేసే ఇసుక మాఫియాలను కూడా అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈసమావేశంలో నగరంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు.త్వరలోనే కార్మిక శాఖ అధికారులను కలసి సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేస్తామన్నారు.

**ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...**

సోమవారం సాయంత్రం ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆటో కార్మికుల సమావేశం శివ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగరంలో ఆటో కార్మికులు దిక్కుతోచనే పరిస్థితిలో ఉన్నారని అన్నారు. ట్రాఫిక్ పోలీసుల భారీ జరిమానాలతో రోజు కష్టపడ్డ సంపాదనలో సగం జరిమానాలకే చెల్లించాల్సి వస్తోందన్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రభాకర్ నాయుడును పరామర్శించిన సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర హెూంమంత్రి కాన్వాయ్ లో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి నార్త్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడును సుగుణమ్మ పరామర్శించారు. సోమవారం సాయిబాబా హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొందుతున్న ప్రభాకర్ నాయుడును పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ సాయి సుధాను కోరారు. ఇందులో నియోజకవర్గ పరిశీలకులు చిట్టి బాబు, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ మన్యం శ్రీనివాసులు, బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం, జయ కుమార్, హాస్పిటల్ అధినేతలు డా. సుకుమార్ డాక్టర్ సుధారాణి వైద్యులు పాల్గొన్నారు.



# పూతలపట్టు ఎమ్మెల్యేకి అభినందనలు

**ఐరాల, మేజర్ న్యూస్:** చిత్తూరుజిల్లా సిపిఐకార్యదర్శి ఎస్ నాగరాజు, తిరుపతి జిల్లా సిపిఐ కార్యదర్శి పి.మురళీలు సోమవారం కాణిపాకంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలసి సాలవ కప్పి అభినందించారు. ఈమేరకు సీపీఐ నాయకులు ఎస్ నాగరాజు, పి.మురళీ మొట్టమొదటిసారిగా పూతలపట్టు అసంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ కలికిరి మురళీ మోహన్, నిరంతరం ప్రజా సమస్యలను ఉద్యోగ ,ఉపాధ్యాయ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వందృష్టికి తీసికెళ్లి సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడానికి తన వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్‌ను విజ్ఞప్తి చేశారు. పూతలపట్టు నియోజకవర్గంలో ప్రజాసమస్యలు ను కమ్యూనిస్టుపార్టీ వారు తన దృష్టి కి తీసుకొస్తే తప్పకుండా సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్ హామీ ఇచ్చారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నేతల వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో సాంఘిక, సంక్షేమ హాస్టల్ సమస్యలతో పాటు విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా భగత్ రవి మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేసి వైరింగ్, బాత్రూం, తాగు నీరు సమస్యను తక్షణమే పరిష్కారం చూపాలని కోరారు. అలాగే జిల్లాలోని కార్పొరేటర్ ప్రైవేటు విద్యాసంస్థలలో జరుగుతున్న అక్రమాలకు కొమ్ముకాస్తూన్న ఆర్ఐఓ, డీఈఓ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లో జరుగుతున్న అక్రమాలను నియంత్రించి చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. ప్రవేటు విద్యాసంస్థలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు కాకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూల్ చేస్తున్న వారిని అడ్డుకోవడంలో ఆర్ఐఓ, డీఈవో, అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఇలాంటి అధికారుల వల్ల విద్యా వ్యవస్థ అవినీతి మైమవుతుందని, వెంటనే వారు ఇరువురిని సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లా లోని ఎస్సీ ఎస్టీ బీసీ గురుకులాలు సమస్యలు పరిష్కరించాలని, కోట లోని అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపాల్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చిన దుస్తులను ముందస్తుగా అమ్ముకుంటున్నారని, వీటిపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు నోటీసులు ఇస్తూ సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శివ బాల పాల్గొన్నారు.



# కన్నులు పండువగా ప్రసన్న వెంకన్న రథోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం స్వామివారి రథోత్సవం కన్నులు పండుగ జరిగింది. ఉదయం 9 నుంచి స్వామి వారి రథోత్సవం ఆలయ మాడా విధుల్లో కులహాలంగా సాగింది. రథంలో కొలువై స్వామి వారు విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. రథోత్సవం ముందు కళాకారులు భజనలు, కోలాటాల మంగళవాయిద్యాలుతో నామ సంకీర్తన ఆలపిస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. కాగా సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ ఘనంగా నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఈఈ నరసింహమూర్తి, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ సూర్య కుమార్ ఆచార్యలు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.



### నేడు ప్రసన్న వెంకటేశ్వరడు చక్రస్థానం

ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన మంగళవారం ఉదయం చక్రస్నానం వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం 9.15నుండి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామివారికి, చక్రత్తాళ్వార్ వారికి వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అలాగే ఉదయం 10.30 నుండి 10.45 గంటల వరకు ఆలయం ఎదురుగా గల పద్మసరోవరంలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించనున్నారు.

# అశ్వవాహనంపై ప్రసన్న వెంకటేశ్వరడి అభయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్కి అలంకారంలో ప్రసన్న వెంకటేశ్వరుడు అశ్వవాహనంపై అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. సోమవారం రాత్రి ప్రసన్న వెంకటేశ్వరుడు అశ్వవాహనంపై ఊరేగుతూ ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు. ఈ వాహన సేవలో ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ వాణి, కంకణ భట్టర్ సూర్య కుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నూతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఉదయం జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియామకం కాబడ్డ సుమిత్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్‌కి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి వేద పండితులు మంత్రోచ్చారణలతో స్వాగతం పలకగా, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు, కాణిపాకం ఈఓ వెంకటేశు, రెవెన్యూ అసోసియేషన్ కలెక్టరేట్ యూనిట్ ప్రెసిడెంట్ పార్థసారథి, ఇతర సంబంధిత అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ నందు చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ గతంలో పశ్చిమ గోదావరి జిల్లాలో కలెక్టర్ విధులు నిర్వర్తించడం జరిగిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీరు,భూ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పారదర్శకంగా అమలు చేస్తామనన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన దగ్గుమళ్లుకు అభినందనలు

### జిల్లా టీడీపీ నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో, ప్రజల ఆశీర్వాదంతో 2 లక్షల 20 వేల ఓట్ల మెజార్టీతో చిత్తూరు పార్లమెంట్ ఎంపీగా గెలుపొంది సోమవారం పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేసిన దగ్గుమళ్ళ ప్రసాద్‌రావుకి జిల్లా టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, కార్యాలయ కార్యదర్శి, మోహన్‌రాజ్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కమిటీ సోమవారం ఒక ప్రకటన ద్వారా హృదయ పూర్వక అభినందనలు శభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.





# తిరుమల శ్రీవారి ఆలయంపై ఈఓ సమీక్ష

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర ఆలయం, చరిత్ర, వాస్తుశిల్పం, విశిష్టత, అనేక ఇతర సంబంధిత విశేషాలపై టీటీడీ ఈఓ జె.శ్యామలరావు సవివరంగా సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో జరిగిన సమీక్షా సమావేశంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఆలయ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తిరుమల శ్రీవారి ఆలయ చరిత్ర, వైఖానస ఆగమ, జీయంగార్ వ్యవస్థ, వివిధ ఆచార వ్యవహారాలు, నిత్య, వార, మాస, వార్షిక సేవా కార్యక్రమాలు, సుప్రభాతం నుంచి ఏకాంతం వరకు ప్రతిరోజు శ్రీవేంకటేశ్వర స్వామికి నిర్వహించే వివిధ కైంకర్యాలను సవివరంగా ఈఓకు వివరించారు. ఉదయం సేవలు, విఐపి దర్శనం, సర్వదర్శనం, ఆర్జిత సేవలు, ఇతర దర్శనాలను కూడా సమీక్షించారు. భక్తులకు కల్పిస్తున్న వివిధ రకాల దర్శనాలు, ఇందుకు సంబంధించిన దర్శన సమయము, ఏ దర్శనానికి ఎంత సమయం పడుతోంది తదితర అంశాలపై సవివరంగా తనకు నివేదిక పంపవలసిందిగా ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథంను ఆయన ఆదేశించారు.



**తిరుమలలో పలు ప్రాంతాల్లో ఈవో తనిఖీలు...** ఇంజినీరింగ్ అధికారులతో కలిసి నారాయణగిరి షెడ్లను ఈఓ పరిశీలించారు. యాత్రికుల రద్దీని సమర్థవంతంగా నిర్వహించడం గురించి కొన్ని విలువైన సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో ఇద్దరు జేఈఓలతో పాటు సీవీఎస్‌వో నరసింహకిషోర్, సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ-2 జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

## మంత్రి కొల్లు రవీంద్రకు శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎక్సైజ్, గనులు భూగర్భ వనరులు శాఖ మంత్రికి తిరుపతి పార్లమెంటు టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రుద్ర కోట సదాశివం శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారిచ్చేంత ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. శ్రీవెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజా మన్ననలు పొందే పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అందించే శక్తి సామర్థ్యాలను మంత్రి కొల్లురవీంద్రకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



## తెలుగుదేశం ప్రభజనం జీర్ణించుకోలేక బ్యానర్లు చించివేత

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దూరు బస్టాఫ్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు బ్యానర్లు కట్టియున్నారు. అయితే ఆదివారం రాత్రిలో గుర్తు తెలియని వ్యక్తులు చింపివేశారని సోమవారం తెలుగుదేశం పార్టి మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మద్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టి ప్రభంజనం శృష్టించిన విషయం అందరికి తెలిసినదే. అయితే ఆ పార్టి ప్రభంజనం శృష్టించినదనే విషయాన్ని జీర్ణించుకోలేక ఆకతాయిలు ఈ పని చేసి ఉంటారని, ఈ పనిచేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వాళ్ళపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, ఇక్కడే కాదు ఇంకెక్కడైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే ఊరుకోమని తెలుగుదేశం మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి తెలియజేశారు.



## భూస్వామికి పట్టా ఇచ్చిన తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలోని వడమలపేట మండలం యనమల పాలెం, తిరుమండ్యం రెవెన్యూ లెక్క దాఖల్లో సర్వే నంబర్ 195 బార్ మూడులో ఐదు ఎకరాల 12 సెంట్లు ప్రభుత్వము ఉంటే దానిలో యనమల పాలెం ఆదిఆంధ్రవాడ దళితులకు మూడు ఎకరాల్లో 60 మందికి ఇళ్ల పట్టాలు సాంఘిక సంక్షేమ వారి ద్వారా 1982లో పట్టాలిచ్చారు. మిగతా ఉన్న రెండు ఎకరాల 12 సెంటు భూములను యనమల పాల్యం గ్రామానికి చెందిన వరమాల చంగయ్య, సిద్ధప్ప అనే భూస్వాములు ఆక్రమించుకోవడం దారుణమని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ యనమల పాలెం దళితులకు ఇచ్చినటువంటి భూములను భూస్వాములు ఆక్రమించి పట్టాలు చేసుకునేటువంటి పట్టాలను రద్దు చేయాలని పట్టాలిచ్చిన తాసిల్దార్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి, డిఆర్ఓకి వినతి పత్రం ఇచ్చారు. అధికారుల స్పందించి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దళితగిరిజన సంఘ జిల్లా కార్యదర్శి నందయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు శివ గ్రామస్తులు బాల ముని, రాజా, నాగముని, దాము, ధనంజయులు మహిళలు పాల్గొన్నారు.



## ద్రౌపతమ్మ పెళ్లికూతురాయే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవట గుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా సోమవారం ద్రౌపది అమ్మవారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణోత్సవం తిలకించడానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పురోహితులు వేదమంత్రాలు నడుమ అమ్మవారి కల్యాణోత్సవం ను జరిపించారు. కళ్యాణోత్సవం ఉభయదారులుగా పేట నీరజ రాధాకృష్ణారెడ్డిలు వ్యవహరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ కోసం ఎస్రీ ఇండియా, ఐఐటీ భాగస్వామ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భౌగోళిక సాంకేతికతలతో ఆవిష్కరణలు, అడ్వాన్స్ లెర్నింగ్ కోసం సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ స్థాపించేందుకు జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్, సొల్యూషన్స్‌లో అగ్రగామిగా ఎస్రీ ఇండియా, ఐఐటీ తిరుపతి నవవిష్కర్ ఐ-హబ్ ఫౌండేషన్ (ఐఐటీటీఎన్ఐఎఫ్) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక సాఫ్ట్‌వేర్, వనరులు, నిపుణుల నేతృత్వంలోని యాక్సెస్‌ను అందించడం ద్వారా విద్యార్థులు, ఫ్యాకల్టీలు, స్టార్టప్‌లు, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌లో భౌగోళిక ఆలోచనను ప్రోత్సహించడం, భౌగోళిక సాంకేతికతను నేర్చుకోవడం, పరిశోధన, అభివృద్ధి కోసం ఈ సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ కేంద్రంగా పని చేస్తుంది. ఇంకా జీఐఎస్, ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్,డేటా అనలిటిక్స్,డొమైన్‌లలో కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌లు నిర్వహించనున్నారు. ఈ ప్రోగ్రామ్‌లు విద్యార్థులకు టెక్నాలజీలో తాజా ట్రెండ్‌లను అన్వేషించడంలో సహాయపడతాయి. సవాళ్లు పరిష్కారం, అన్వయించడం నేర్చుకుంటారు. తద్వారా భౌగోళిక రంగంలో ఆశాజనకమైన కెరీర్‌లకు సిద్ధంగా ఉంటారు. ఈ జ్ఞానం, నైపుణ్యం దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది అని డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు అభినందనలు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. మంత్రి నారా లోకేష్‌ను రవి నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రవి నాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పస్తు పట్టించిన విద్యా శాఖ వ్యవస్థను అభివృద్ధి చేసి విద్యార్థులకు చేయూతను అందించాలని కోరారు. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యార్థి సంఘం నేతలతో భేటీ అయి విద్యాశాఖ ప్రతిష్టకు చర్యలు తీసుకోవడం విద్యార్థుల అదృష్టం అన్నారు. నేటి నుంచి రాష్ట్రంలోని విద్యార్థులకు, విద్యా వ్యవస్థకు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుకు డోకా లేదన్న భరోసా కలిగిందన్నారు. వైసీపీ పాలనలో విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారు. విద్యార్థులకు అందించే చిక్కీల నుంచి బ్యాగుల వరకు అన్నీ స్కాములే వైసీపీ పాలనలో కాలేజీలు, యూనివర్సిటీలు గంజాయికి నిలయాలుగా మారాయని విమర్శించారు. ఇక నుంచి రాష్ట్రంలో గంజాయి వాసన రావడానికే వీల్లేక్కుండా చేపడుతూ గాడి చెప్పిన విద్య వ్యవస్థను నారా లోకేష్ సమర్థవంతంగా అమలు చేస్తారన్నారు. విద్యాశాఖాలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, నాణ్యత ప్రమాణాలు పెంచి దేశంలోనే రాష్ట్ర విద్యాశాఖను అగ్రగామిగా నిలబెడతారన్న నమ్మకం ఉంది అని తెలిపారు.



## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.నట రాజన్, చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా సోమవారం ఉదయం భాద్యతలు స్వీకరించిన తరువాత సాయంత్రం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి అలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఎన్.సోమశేఖర్, గణేష్ స్వామి,వేదపండితులు రాజగోపురం వద్ద ఘనంగా పూర్ణకుంభలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత, ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్ర పటాలు, పట్టువస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పి.బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలకు ఘనసన్మానం

**పలమనేర, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలోచదవుకొన్న 10వ తరగతి విద్యార్థినీలు ప్రథమశ్రేణి, ధ్వితియశ్రేణి అమూల్య, భానుశ్రీ, తృతీయ శ్రేణి తబసుమ్. 2024 సంవత్సరంలో అత్యుత్తమైనమార్కులు సాధించి పాఠశాలకు నిలిచారు. వీరందరికీ శాలవాలను కప్పి ఘనంగా సన్మానించారు. పెద్దలు కొంత పారితోషాకాన్ని అందజేశారు. అదేవిదంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ప్రతి ఒక్కరూ మంచిమార్కులు మంచి పేరు తేవాలని స్థానిక గ్రంథాలయధికారి హేమంత్ కుమార్, యోగగురు నందగోపాల్, సేవాకార్యకర్త మధుమోహన్ రావ్, మేధర సంఘం మల్లిక, బాలికల తల్లితండ్రులు పాల్గొని ప్రధానోపాధ్యాయురాలు లతను ఉపాధ్యాయినిలను సిబ్బందిని పేరు పేరున ప్రశంసించి అభినందించారు. అదేవిధంగా పాఠశాలలోని ప్రతిఒక్కరుప్రతి సంవత్సరం ఉన్నత మైన మార్కులు సాధించిఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు.





## రుద్ర భూమిలో చెట్లు నాటే కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాంధీ నగర్‌లో ఉన్న రుద్ర భూమి నందు శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం సందర్భంగా స్థానిక పట్టణ బిజెపి అధ్యక్షులు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్నిచేపట్టారు. ఇందులో నేరేడు, జామ, మద్ది, మహా గని, గోరింటాకు, వేప చెట్లు, చింత చెట్టులతో పాటు తదితర చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలోలోకనాథ నాయుడు, ఉపేంద్ర, నరేష్, ముస్తఫా, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజనాల బండ భూముల వేలం ద్వారా టీటీడీకి రూ 60వేలు ఆదాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాజనాల బండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ భూములకు సంబంధించిన వేలంపాట ద్వారా టీటీడీకి రూ. 60వేలు ఆదాయం సమకూరినట్లు టీటీడీ తహసిల్దార్ లలితాంజలి తెలిపారు. రాజనాల బండ లక్ష్మీనరసింహస్వామి మన్యం భూములు పెద్దకొండ మరి కాకతి దిగువపల్లి పెద్ద ఎల్లకుంట్ల చౌడేపల్లి తదితర రెవెన్యూ గ్రామాలలో ఉన్నాయి. ఆయా భూములకు నిర్వహించిన వేలంకు అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చారు పలుచోట్ల మామిడి పల సాయం ఇంకా ఉన్నందున వాటిని మినహాయించి తక్కిన భూములను మూడేళ్ల పాటు లీజుకు వేలం నిర్వహించారు. దీంతో అరవై వేలు ఆదాయం సంకురిందని అధికారులు వెల్లడించారు. కాగా గతంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించేటప్పుడు అప్పటికప్పుడే వేలం నిర్వహించేవారు అయితే టీటీడీ ఆధీనంలోకి వచ్చిన తర్వాత తొలుత బ్యాంకుల నుంచి ఈవో పేరున డీడీలు ఇవ్వాలని అధికారులు తెలపడంతో రైతులు బ్యాంకులకు పరుగులు తీసి వాటిని తీసుకొచ్చారు. దీంతో ఉదయం 11 గంటలకు జరగాల్సిన వేలం పాట సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి టిటిడి అధికారులు స్థానికులు రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఖజానాతో జగన్ కోటల నిర్మాణం

## - ప్రజాధనాన్ని దోచుకునేందుకు భారీ స్థాయిలో కట్టడాలు - టిడిపి నేతలు ఆరోపణలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం పాలనలో ప్రభుత్వ ఖజానాతో మాజీ సీఎం జగన్ కోటల నిర్మాణం చేపట్టి ప్రజాధనాన్ని దోచుకునేందుకు భారీ కట్టడాలను నిర్మించాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, అధికార ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు, సీనియర్ నాయకులు వుకా విజయ్ కుమార్ మాట్లాడారు. చంద్రగిరి కోటను తలదన్నేలా వైసీపీ ప్రభుత్వంలో తన సొంత పార్టీ కార్యాలయాలను కోట్ల ఐదు రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టి భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టారని మండిపడ్డారు. మళ్లీ తమ అధికారంలోకి వస్తామని రిషికొండపై కుమార్ 500 కోట్ల రూపాయలు ప్రజాధనం విచ్చించి భారీ నిర్మాణాలు చేపట్టారన్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం వద్ద భారీ స్థాయిలో పెద్ద నిర్మాణాలు చేపట్టారన్నారు. సుమారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జగన్ నేర్పించిన అవినీతి కట్టడాలపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నిర్మాణాలకు రాంకీ సంస్థకు కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచి పెట్టారని, దానికి ప్రతి ఉపకారంగా సుమారు 46 ఎకరాల్లో నిర్మిస్తున్న భవనాలను వైసిపి నేత ఆళ్ల అయోధ్య రామ రెడ్డి నిర్మాణాలు చేపట్టారన్నారు. అలాగే చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేపట్టారన్నారు. 40 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీకి తిరుపతిలో ఒక్క పార్టీ కార్యాలయం కూడా లేదని, కానీ ఐదేళ్ల వైసీపీ స్థానంలో ఇన్ని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి పార్టీ కార్యాలయంలో నిర్మాణం చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, టిడిఆర్ బండ్లు జరిగిన అవినీతిని వెలికి తీసి ప్రజలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో తలం పోగొట్టుకున్న బాధితులకు ఎన్డీఏ కూటమి అండగా నిలుస్తుందని చెప్పారు. తిరుపతిలో జరిగిన అవినీతిపై చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రజాధనాన్ని వెలికి తెప్పిస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చేజర్ల మనోహరా చారి, యశ్వంత్ రెడ్డి, ఎస్వీఎం శ్రీధర్, మునికృష్ణ జంగయ్య పాల్గొన్నారు.

# ఉన్నచ చదువులతో తల్లిదండ్రులకు గౌరవం తేవాలి

## పిల్లలకు టెస్ట్ బుక్స్ స్కూల్ బ్యాగ్ లు అందజేసిన దొడ్ల కరుణాకర్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో తమ తల్లిదండ్రులకు గౌరవం ఇచ్చే విధంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం తుమ్మలగుంట గ్రామపంచాయతీలోని ఉప్పరపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, అందజేశారు. అలాగే పిల్లలకు చాక్లెట్లు, మధ్యాహ్నం భోజనంతో అందించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ తత్వంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కోరుకున్న స్థాయికి విద్యార్థులు ఎదగాలంటే ఉన్నత స్థాయి విద్య తోనే సాధ్యమని చెప్పారు. మంచి నడవడికతో ఉపాధ్యాయులు బోధించే విద్యను అందిపుచ్చుకొని మీ ఊరుకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉన్నత చదువులు కోసం తన వంతు సహకారం అందిస్తానని, ఇబ్బందుల వల్ల చదువులు మధ్యలో ఆపేయకుండా మీకందరికీ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెంగల్ రమానాయుడు, శ్రీనివాసులు రాయల్, పార్లపల్లి భరత్ కుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, స్కూల్ టీచర్స్ చెంచు శేఖర్, అయ్యప్ప, నవీన్, సురేష్, ఉమాపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

